200651

Regd. No. H-634

[4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad.

సంపుటి 4 హైదరాబాద్, శుక్రవారం 19-9-1958 నంచికి 80

చక్రవర్తి విక్రమాదిత్యుని స్మారకచిహ్నం

ఉజ్జయని. సెప్టెంబర్ 18

విక్రమాదిత్య చక్రవర్తి స్మారకార్థం. ఉజ్జయని. గరంలో ఐదులక్షల ఖర్చుతో "విక్రమ కీర్తి మందిరం" నిర్మించబడుతున్నది. విక్రమ్ విశ్వ విద్యాలయం నిర్మించటానికి నిర్ణయించబడిన స్థలంలోనే ఈ స్మారక చిహ్నాన్ని నెలకొల్పాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించి నిర్మాణ కార్యక్రమం ప్రారంభించినది. ఖర్చులో సగభాగం ప్రభుత్వం భరిస్తుంది. మిగిలిన ధనం చందాల రూపంలో వసూలు చేయబడినది.

దమ్ము, దగ్గు, కడుపు నొప్పులకు

ఆస్పత్రి డా॥ పి. భీమారావు 4-5-55 హస్మత్‌గంజి వెనుక కోటిదగ్గర-సుల్తాన్ బజార్, హైదరాబాదు

(1) పాత ఉబ్బసము, దమ్ము దగ్గుల, దద, గుండెనొప్పుల;

(2) కడుపునొప్పుల, కడుపులో పుండ్లతోనూ సమస్త శూలల పరిణామ శూలల 4 వారములలో ఉత్తమ నిర్దోషద చికిత్సచే గ్యారంటీగా, పూర్తిగా, తిరిగి ఎప్పటికీ లేవకుండా కుదర్చుదును. జవాబులకు మీ అడ్రసుతో పోస్టు కవరు పంపండి.

(Khan & Sons)

ద్వితీయ ప్రణాళికను విజయవంతం చేయటానికి తీవ్ర కృషి

లోక్ సభలో ప్లానింగ్ మంత్రి శ్రీ నందా విజ్ఞప్తి

లక్ష్యాలను సాధించలేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను విజయవంతం చెయ్యటానికి సర్వ విధాలా కృషిచేయాలని ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోక్‌సభలో ఉద్ఘాటించారు.

రెండవ పంచవర్ష ప్రణాళికకు సంబంధించి, ప్లానింగ్ కమిషన్ సమర్పించిన నివేదికపై శ్రీ నందా ప్రసంగించారు

పేదరికంలో బాధపడుతున్న అధిక సంఖ్యాక ప్రజానీకం స్థితిగతులు కొంతవరకైనా బాగుపడకుండా, రెండవ పంచవర్ష ప్రణాళిక విఫలమైనపక్షంలో ఇంతవరకు జరిగిన కృషి, పడిన శ్రమ, యావత్తు వమ్ము కాగలదని, పాంబిరంగా ఎంతమాత్రంపురోగమించలేమనీ శ్రీ నందా హెచ్చరించారు.

ప్రణాళిక విజయవంతంగా అమలు జరపబడటానికి గాను అమెరికా ఋణ సహాయం చేసినందుకు, ప్రజా సోషలిస్టు వాయకుడు శ్రీ అశోక్ మెహతా స్వతంత్ర పక్షుడు శ్రీ మసానీగార్ల తర్పులో పాల్గొంటూ, కృతజ్ఞత వెల్లడించారు.

విదేశ సహాయంపై ఆధార పడటం దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని కమ్యూనిస్టు గ్రూపు ఉపనాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ హెచ్చరించారు. కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ముసిశ్వర్‌దత్ శ్రీ ముఖర్జీ అభిప్రాయంతో ఏకీభవించారు.

అధిక వ్యవసాయోత్పత్తి ప్రాధాన్యాన్ని గూర్చి పెక్కుమంది సభ్యులు వర్ణించారు.

ఇరిగేషన్ సౌకర్యాలను పూర్తిగా వద్వినియోగం చేసుకోవాలనీ, వ్యవసాయ దారులకు రుణాలు ఎక్కువ సమకూర్చి చేయాలనీ కాంగ్రెస్ సభ్యుడ రామ్‌సుభాగ్ సింగ్ విజ్ఞప్తి చేశారు.

జనతా పెరుగుదలను అరికట్టటాన్ని ప్రభుత్వం గట్టి చర్యలను గైకొనాలని శ్రీ మహావీర్ త్యాగి (కాంగ్రెస్) సూచించారు.

సహకార రవాణా సంఘాలు

పథకం సిద్ధమైనట్టు లోక్ సభలో వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18

రాష్ట్రాలలో సహకార రవాణా సంఘాలను ఏర్పాటు చేయటానికి సంబంధించి పథకానికి తుది రూపం ఇవ్వబడినదని రవాణా, రాకపోకల శాఖలో మంత్రి శ్రీ రాజబహదూర్ నేడు లోక్ సభలో శ్రీ రామ్‌పన్ ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు.

మొట్టమొదట పశ్చిమ బెంగాల్, బొంబాయి, కేరళ, మద్రాసు రాష్ట్రాలలోను, ఢిల్లీలోను ఒక పైలట్ స్కీమును ప్రారంభించటం జరుగుతుందని శ్రీ రాజబహదూర్ అన్నారు. ఈ స్కీమును పురస్కరించుకొని ఐదు రవాణా సహకార సంఘాలు నెలకొల్పబడగలవని ఆయన అన్నారు. వీటిలో ఒక్కొక్క దానికి 10 వాహనాలు ఉంటాయి ఈ వాహనాలు అంతర్-నగర, అంతర్ రాష్ట్ర రోడ్లపై నడుపుతారు, రూట్లను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయిస్తాయి.

"మధ్య ప్రదేశ్ లో రాష్ట్రపతి పాలన నెలకొల్పాలి"

సోషలిస్టు పక్షం నాయకుని విజ్ఞప్తి

భోపాల్, సెప్టెంబర్ 17

మధ్య ప్రదేశ్ అసెంబ్లీలో సోషలిస్టు పక్షంనాయకుడు శ్రీ జగదీష్‌చంద్ జోషి తిరిగి ప్రశాంత పరిస్థితులు ఏర్పడేవరకు మధ్యప్రదేశ్‌లో రాష్ట్రపతి పరిపాలన నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆహార సమస్యను పరిష్కరించలేక పోవటమే కాక ఆహార ఉద్యమంలో పాల్గొన్న వారిని న్యాయాన్యాయ విచక్షణ లేకుండా నిర్దాక్షిణ్యంగా శిక్షిస్తున్నదని ఆయన ఆరోపించారు

కొత్త పన్నులద్వారా లక్ష్యానికి మించి 70 కోట్ల రాబడి

ప్లానింగ్ మంత్రి నందా వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఇంతవరకు విధించిన పన్నుల ద్వారా ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్లానింగ్ కమిషన్ లక్ష్యానికి మించి 70 కోట్ల రూపాయలు, అంటే మొత్తం 993 కోట్ల రూపాయలు లభించగలవని ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోక్‌సభలో అన్నారు.

ఇనిగాక, ఆదనంగా 140 కోట్ల రూపాయలను రాబట్టడానికి అదనంగా పన్నులు విధించవలసిందిగా రాష్ట్రాలను కోరటం జరిగిందని శ్రీనందా అన్నారు.

అక్టోబర్ నెలాఖరు నాటికి వనపర్తికి విద్యుచ్ఛక్తి

మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు హామీ

హైదరాబాదు, సెప్టెంబర్ 18

ఎగువ సభ సభ్యుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి, వనపర్తి మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ వి. బాలయ్యగారలతో కూడుకొన్న ప్రతినిధివర్గం ఒకటి ఈ నెల 16వ తేదీన రాష్ట్ర విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారిని కలుసుకొని వనపర్తికి విద్యుచ్ఛక్తి సరఫరాను తిరిగి ప్రారంభించవలసిన ఆవశ్యకతను వివరించగా, వచ్చే అక్టోబరు నెలాఖరు నాటికి వనపర్తికి విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాటు చేస్తామని మంత్రి గారు హామీ ఇచ్చారు.

వనపర్తికి గత నలభై సంవత్సరాల నుంచి ఒక ప్రైవేట్ సంస్థ విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తూ ఉన్నది. ప్రజాని గత జనవరినుంచి ఈ సంస్థ సరఫరా నిలిపివేసినది.

రైళ్లలో దోపిడీలు, దొంగతనాలు

లోక్ సభలో చర్చలు జరిగే సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18

పరుగిడుతున్న ప్రయాణీకులలో దొంగతనాలు, దోపిడీలు జరగకుండా చూసే విషయమై లోక్ సభ ప్రస్తుత సమావేశంలో చర్చ జరపగలదని అనుకుంటున్నారు.

ఈ విషయమై సభలో చర్చ జరగాలని స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగారు ఒక సూచన చేయగా, రైల్వే మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ దానిని అంగీకరించారు.

అంతకు ముందు రైళ్లలో జరుగుతున్న దొంగతనాలు, దోపిడీల విషయమై సభ్యులు పెక్కు ప్రశ్నలు కురిపించారు.

కదం ఆనకట్టక్రింద పంట భూమి

నీరు సరఫరా విషయమై అధికారులకు శ్రీ జె. వి. ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 18

ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు ఇటీవల గండిపడిన కదం ఆనకట్టను గత శనివారం నాడు తనిఖీ చేసారు.

వరదలవల్ల పంటలకు తీవ్రంగా దెబ్బ తగిలిన ప్రాంతాలలో కూడా మంత్రిగారు పర్యటించారు.

12 వేల ఎకరాలమేర ఉన్నఎరుగు పంట పైరులకు నీరు సరఫరా చేసే సమస్యను పరిశీలించి, నదిలోంచి కాలవలలోనికి నీరు తోడ వలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారట ఈ పనిని వెంటనే ప్రారంభిస్తారని తెలుస్తున్నది.

గుడిపాడుపై తాత్కాలిక ఆనకట్ట నిర్మాణం పని రెండు రోజులలోపూర్తి కాగలదని, దీనివల్ల కూడా పైరులకు నీరు లభించ గలదని తెలుస్తున్నది.

కదం ఆనకట్టపు జరిగిన నష్టాన్ని గురించి మంత్రిగారు సవివరంగా తెలుసుకొన్నారు.

ఆనకట్ట పునర్నిర్మాణం పని త్వరలో ప్రారంభించ జరగలదని ఆయన ఆశాభావాన్ని వెల్లడించారు.

మూడు నగరాలలో సమితి పర్యవేక్షణ దళాల ఏర్పాటు

హేమర్ షెల్డ్ ప్రతిపాదనకు అరబ్ రాజ్యాల ఆమోదం

(ఐక్యరాజ్యసమితి)

న్యూయార్క్, సెప్టెంబర్ 18

ఐక్య అరబ్ రిపబ్లిక్, జోర్డాన్, లెబనాన్ దేశాలలో సమితి పర్యవేక్షణ దళాలను నెలకొల్పటానికి సమితి కార్యదర్శికి ఆయా దేశాల ప్రభుత్వాలు తమ అంగీకారం తెలిపినవని విశ్వసనీయ వర్గాలవారు నేడిక్కడ వెల్లడించారు

ఇటీవల మధ్యప్రాచ్య యాత్రలో శ్రీ హేమర్ షెల్డ్ సాధించిన విజయాలలో ప్రముఖంగా పేర్కొనదగినది ఇదేనని వారు వెల్లడించారు.

శ్రీ హేమర్ షెల్డ్ రూపొందించిన పథకం ప్రకారం, సిరియా రాజధాని డమాస్కస్ లోనూ, జోర్డాన్ రాజధాని అమ్మాన్ లోనూ, బీరుట్ నగరంలోనూ పర్యవేక్షణ దళాలు తమ స్థావరాలను ఏర్పాటు చేసుకొనగలవని తెలుస్తున్నది. కైరో నగరంలో పర్యవేక్షణ దళ కార్యాలయం ఉండవని కూడా తెలుస్తున్నది.

గత నెల జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశంలో బ్రిటన్, అమెరికాలు చేసిన ప్రతిపాదనానుసారం శ్రీ హేమర్ షెల్డ్ ఈ పథకాన్ని రూపొందించారు.

తుంగభద్ర ప్రాజెక్టు

ప్రథమదశ పూర్తి అయినట్టు బోర్డు అధ్యక్షుని ప్రకటన

కొత్తగూడెం, సెప్టెంబర్ 17

తుంగభద్ర ప్రాజెక్టు ప్రథమ దశ పూర్తి అయినదని 148 చదరపు మైళ్ల విస్తీర్ణం గల జలాశయం ఇప్పుడు నీటితో నిండి ఉన్నదని తుంగభద్రా బోర్డు అధ్యక్షుడు శ్రీ బి. జె. గోఖలే నేడిక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

(తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం 1945 లో ప్రారంభమైనది.)

తుంగభద్ర బోర్డు సమావేశానంతరం విలేఖరులతో ముచ్చటిస్తూ, ప్రాజెక్టుకు సంబంధించిన పథకాలన్నీ పూర్తి అయినట్లయితే. ఇరిగి మన విజయనగర సామ్రాజ్యాన్ని కళ్ళకాన వచ్చునని శ్రీ గోఖలే అన్నారు.

బళ్ళారి కర్నూలు భాగంలో పూర్తిగా 215 మైళ్ళ పొడవున కుడికాలవ నిర్మాణం పూర్తి అయినదనీ, రాయచూర్ వైపు మాత్రం 127 మైళ్ళ పొడవున కాలవ తవ్వవలసి ఉండగా 58 మైళ్లవరకే కాలవనిర్మాణం జరిగిందని శ్రీ గోఖలే అన్నారు. ఈ కాలవద్వారా 7 లక్షల ఎకరాల నీటి పారుదల సౌకర్యం లభించ గలదని ఆయన వివరించారు.

కుడివైపు ఎగువ కాలవ నిర్మాణం గురించి ప్రస్తావించి, ఈ కాలవ నిర్మాణానికి 20 కోట్ల రూపాయలు ఖర్చు కాగలవని, దీనివల్ల రాయలసీమ లోని మెరక భూమికి నీరు లభించ గలదని, ఈ పథకం ఇంకా మంజూరు కాలేదని శ్రీ గోఖలే తెలియ జేసారు. అయితే, ఈ లోగా ప్రాథమిక పనులు ప్రారంభమైనవని ఆయన అన్నారు.

ఒకొక్కటి 9 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల నాలుగు జనరేటర్ల లో రెండు జనరేటర్లను నెలకొల్పటంకూడా పూర్తి అయినదని శ్రీ గోఖలే వెల్లడించారు, ఇంతేగాక, ఆనకట్టకు 16 మైళ్ళ దిగువన హంపీవద్ద నిర్మించదలచిన 4 యూనిట్లలో రెండు యూనిట్లతో పని ప్రారంభమైనదని ఆయన అన్నారు. విదేశ మారకద్రవ్యం కొరతవల్ల తక్కిన నాలుగు జనరేటర్లను ఏర్పాటు చేయటంసాధ్యపడలేదనిఆయనఅన్నారు

రాయచూర్ వైపున 104 000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయటం అన్నది పథకంలో మరొక అంశమని ఆయన అన్నారు.

డాక్టర్ భగవాన్ దాస్ అస్తమయం

వారణాసి, సెప్టెంబర్ 18

ప్రముఖతత్వ వేత్త డాక్టర్ భగవాన్ దాస్ నేటిరాత్రి 8 గంటలకు స్వర్గస్థులైనారు.

బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ్ శ్రీ భగవాన్ దాస్ గారి పుత్రుడు. శ్రీదాస్ వయస్సు 90 సంవత్సరాలు.

రోడ్డు రవాణా పునర్నిర్మాణ కమిటీ

నగరానికి 21 వ తేదీన రాక

హైదరాబాద్, సెప్టెంబరు 17

భారత ప్రభుత్వంచే నియమించబడిన రోడ్డు రవాణా పునర్వ్యవస్థీకరణ కమిటీ సెప్టెంబరు 21 వ తేదీన ఇక్కడికి వస్తున్నది. ఈ కమిటీకి శ్రీ ఎమ్. ఆర్. మాసాని అధ్యక్షులు, మోటార్ రవాణా పరిశ్రమ యజమానులు దుల గూర్చి వివరించడానికి ఈ కమిటీ నియమించ బడింది.

ఈ కమిటీకి నివేదించాల్సిన విషయాలను గూర్చి ఆంధ్ర రవాణాసంఘం కల ఇతర వర్తకులు సూచనలు చేయాలని హైదరాబాద్ మోటారు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కుర్షీద్ హసన్ విజ్ఞప్తి చేస్తున్నారు. మోటారు రవాణాకు సంబంధించిన సమస్యలను చర్చించడానికి ఈ యూనియన్ త్వరలో జనుల యజమానులతోను, రవాణాకంపెనీల ప్రతినిధులతోను కూడిన ఒక సభ జరుపుతుంది.

భూవసతి గరిష్ఠ పరిమితి

తగ్గించటం అన్న ప్రశ్నే లేదని రెవెన్యూమంత్రి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 18

భూదాన,గ్రామదానోద్యమాలకింద లభించిన భూములకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చెయ్యదలచిన శాసనం విషయమై సంప్రదించటానికిగాను తాను ఆచార్య వినోబా భావే గారిని ఈ నెల 26వ తేదీన కలుసుకున్నానని రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నేడు విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు. ఈ శాసనాన్ని వచ్చే శాసనసభ సమావేశంలో ప్రవేశపెట్ట నున్నామని ఆయన అన్నారు.

ఎస్టేట్ల రద్దుచట్టంక్రింద స్వాధీనం చేసుకున్న ఎస్టేట్లకు కౌండులరూపంలో నష్టపరిహారం చెల్లించటానికి అధికారం పొందటానికిగానుమరొక బిల్లును ప్రవేశపెట్టనున్నామని శ్రీ వెంకటరావుగారు అన్నారు.

స్వాధీనం చేసుకొన్న ఎస్టేట్లకు ప్రభుత్వం చెల్లించవలసిన నష్టపరిహారం 7 కోట్ల రూపాయలు. అయితే ఈ మొత్తంలో సగాన్ని ప్రభుత్వం ఈవరకే చెల్లించివేసినది.

రాష్ట్రప్రభుత్వం భూకమతాలపరిమితి బిల్లులో వ్యవసాయ ఆదాయానికి నిర్దేశించిన 5400 గరిష్ట పరిమితిని తగ్గించాలని ప్లానింగ్ కమిషన్ గాని, కేంద్ర ప్రభుత్వంగాని ఏరైనా ప్రతిపాదన చేసినదానని ప్రశ్నించగా, అట్టి ప్రతిపాదనచేయబడినట్టు తనకేమీ తెలియదని శ్రీ వెంకటరావుగారు అన్నారు. కేంద్రం ఇటువంటి ప్రతిపాదన గురించి హెచ్చరిస్తున్నా రాష్ట్రప్రభుత్వానికి అట్టి సమాచారం అందలేదని ఆయన అన్నాడు భూకమతాల బిల్లును రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టే ముందు కేంద్ర ప్రభుత్వ ఆమోదాన్ని పొందటం జరిగిందని రెవెన్యూ మంత్రి వివరించారు ప్లానింగ్ కమిషన్ కూడా బిల్లులోని విధిధానాలను ఆమోదించినదని ఆయన అన్నారు.

"శాసనసభ మరోవిధంగా నిర్ణయిస్తే తప్పలేదు కాని, రాష్ట్రప్రభుత్వానికి సంబంధించినంతవరకు వ్యవసాయ ఆదాయానికి నిర్ణయించిన గరిష్ఠ పరిమితిని మార్చటం అన్న ప్రశ్నే లేదని" శ్రీ వెంకటరావుగారు అన్నారు.

బంజరు భూముల వివరాలు

రాష్ట్రంలో ప్రజలకు ఇవ్వదగిన బంజరు భూమి 33,06,284 ఎకరాలని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు అన్నారు.

తెలంగాణాలో ఇట్టి భూమి 12,48,018 ఎకరాలనీ, ఆంధ్ర ప్రాంతంలో 20,63,221 ఎకరాలనీ ఆయన అన్నారు.

రాష్ట్రంలో పంచదగిన భూమి 8 లక్షల స్టాండర్డు ఎకరాలని శ్రీ సుందరయ్య చేసిన ప్రకటన సరియైనదికాదనీ, రాష్ట్రంలో లభ్యమౌతున్న భూమి నంతటినీ స్టాండర్డు ఎకరాలలోనికి మార్చినట్లయితే అది 14.09 లక్షల ఎకరాలు కాగలదని మంత్రి తెలిపారు.

"ప్రభుత్వ బంజరు భూములను వేలాది ప్రజలు ఆక్రమించుకొని ఉన్నారు. ఎవ్వరికీ ఇవ్వగూడదనే నిషేధం ఉన్న భూములుగూడా ఆక్రమించుకొనబడి ఉన్నవి. ఎవ్వరికీ యివ్వగూడదనే నిషేధం ఉన్న భూముల జాబితా ఇప్పుడు సిద్ధం చేయబడుతున్నది. 1959 ఆఖరుకు ఈ జాబితా పూర్తిఅవుతుందని ఆశిస్తున్నాము. అప్పటివరకు ఇట్టి భూములను ఆక్రమించుకొన్నవారిని వెళ్ళగొట్టడం జరగదు. ఈ జాబితా పూర్తిఅన తరువాత ఎంతమంది వెడలగొట్టబడతారో చెప్పలేను" అని శ్రీ

(మిగతా 4వ పేజీలో)

అర్ధరాత్రి అడవి నుంచి వచ్చిన అతిథులు

బాలకోట్, సెప్టంబరు 18

గిర్ అడవికి చెందిన రెండు సింహం పిల్లలు తమ తల్లితో సహా ఈ నెల 16 వ తేదీ రాత్రి ఫాచ్రియా అనే గ్రామంలోని ఒక కుమ్మరి గృహంలోకి చడీ చప్పుడు కాకుండా ప్రవేశించినవని నేడిక్కడకు చేరిన వార్తల వల్ల తెలుస్తున్నది.

ఈ సింహ క్రియం కళ్ళపడగానే ఆ ఇంట్లో ఉన్న వారు హడలెత్తి పోయి, "అయ్యో, బాలోయ్" అంటూ పెద్దగా అరుపులు, పెడబొబ్బలు పెట్టుకుంటూపారిపోయారు. అయితే ఇంటియజమాని ధైర్యాన్ని చిక్కబట్టుకొని, సింహం పిల్లలలో ఒకదానిని తలుపుకు గొళ్ళంపెట్టి గదిలో బంధించారు ఈ లోగా పారిపోతూ ఇంటివారు చేసిన గోలకు భయపడి తక్కిన సింహం పిల్ల, దాని తల్లి అక్కడనుంచి ఉడాయించినవి.

అతర్వాత, అటవీ సిబ్బందిని గ్రామానికి రప్పించగా, వారు కుమ్మరి ఇంటిగదిలో నుంచి సింహం పిల్లను క్షేమంగా తోలుకుపోనులోనికి దానిని తోపారుకాని అది బోమలోంచి తప్పించుకొని, ప్రక్కనున్న అడవిలోనికి పారిపోయింది.

అధిక వర్షాలవల్ల గిర్ అడవులలో దోమలబాధ అపరిమితంగా, దానికి తట్టుకోలేక సింహాలు ఇటీవల కొన్ని రోజులుగా చుట్టుపట్ల ప్రాంతాలలో విహారాలు సాగిస్తున్నవి.

మంగళగిరి టి. బి. హాస్పటల్

హైదరాబాద్, సెప్టెంబర్ 18

మంగళగిరి టి. బి. సానిటోరియం (క్షయ చికిత్సాలయం) గత సోమవారంనాడు రాష్ట్రప్రభుత్వానికి అప్పజెప్పబడినది

ఈ ఆస్పత్రిలోను 6 లక్షలు పెట్టి కట్టబడిన బోర్డుటలో నిర్మించబడిన రుగ్మతలకు జిల్లా టి. బి. అసోసియేషన్ ఆధ్వర్యంలో సేకరించగా, ప్రభుత్వం మరి 8 లక్షల రూపాయలు గ్రాంటుగా ఇచ్చింది.

మార్షల్ టిటో ఆసియా పర్యటన

బెల్గ్రేడ్, సెప్టెంబర్ 18

ఆసియా, దూరప్రాచ్యదేశాల పర్యటన నందర్భంగా ఈ వత్సరం చివరి భాగంలో యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో కైరో వెళ్లనున్నారని అభిజ్ఞవర్గాలవారు తెలుపుతున్నారు. మార్షల్ టిటో ఇండోనేషియా, సిలోన్, సిరియా, భారతదేశాలను కూడా సందర్శించవచ్చునని అనుకుంటున్నారు.

పాక్ మంత్రివర్గంలో అభిప్రాయ భేదాలు

కరాచీ, సెప్టెంబర్ 17

నూన్ మంత్రివర్గంలో శాఖల విభజనపై అభిప్రాయ భేదాలు ఏర్పడినవని, దీనితో ప్రస్తుత ఆర్థిక మంత్రి శ్రీ అమ్‌జద్ అలీ బహుశా రాజీనామా ఇచ్చి వెళ్ళవచ్చునని ఇక్కడ తీవ్రమైన పుకార్లు బయల్దేరినవి.

ప్రస్తుతం మాంట్రియాల్‌లో కామన్వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొంటున్న శ్రీ అమ్‌జద్ అలీ ఆర్థిక, తదితర విధానాల విషయంలో నూన్‌తో తీవ్ర అభిప్రాయ భేదాలు ఉన్నట్టు తెలుస్తున్నది

అయితే ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ప్రధాని నూన్ అభిప్రాయ భేదాలున్నాయన్న వార్తలను ఖండించారు అమ్‌జద్ అలీ రాజీనామా ఇస్తాడన్న వార్త కూడా అబద్ధమని ఆయన అన్నాడు.

అయితే సెప్టెంబర్ 20 వ తేదీనాడు అవామీలీగ్ సభ్యులు మంత్రివర్గంలో చేరిన తర్వాత శాఖల శాశ్వత విభజన జరగగలదని నూన్ అన్నారు.

నిన్న కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారంచేసి కృషిక్ శ్రామిక పార్టీ నాయకుడు శ్రీ హమీదుల్ హక్ చౌదరీని అమ్‌జద్ అలీ లేదుగనకఆయన శాఖను చూస్తూ ఉండవలసినదిగా కోరటం జరిగినది

అయితే నూన్ అమ్‌జద్ అలీ విభేదాలు సమసిపోనివడంలో హమీదుల్ హక్ చౌదరియే శాశ్వత ఆర్థికమంత్రి కాగల అవకాశాలు లేకపోలేదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

THE NAME FOR Good Dry-Cleaning DYEING DARNING

Fashions ELECTRIC DRY-CLEANERS

KINGSWAY PARKLANE, BEGUMPET, KAMPALLY, NAYAPUL, KACHIGUDA

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, సెప్టెంబరు 18

ఆరంభధర	35*58
ముగింపుధర	35*56

పబ్లిక్ టెలిఫోన్ ఛార్జీల హెచ్చింపు

లోక్‌సభలో శ్రీ పాటిల్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18

ఒకే పట్టణంలో ఒకచోటినుంచి మరొకచోటికి పబ్లిక్ టెలిఫోన్‌ను ఉపయోగించి ఫోన్‌చేస్తే రెండణాలకు బదులు ఇకముందు 15 నయాపైసలు వసూలుచేయాలని ప్రభుత్వం తలపెట్టినట్టు లోక్‌సభలో రవాణామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఈరోజున తెలియజేశారు.

టెలిఫోన్ల అభివృద్ధికి డబ్బు అవసరంఉన్నది గనుక ఈ చర్యకు పూనుకొన్నామని ఆయన అన్నారు.

శ్రీ ఎన్. సి. లహరీ ప్రశ్నకు సమాధానమిస్తున్న శ్రీ పాటిల్ దశాంకపద్ధతి నాణేలు ఉపయోగించటానికి వీలుగా ఆ టెలిఫోన్‌లలో అవసరమైన మార్పులు చేయబడుతున్నాయని మిగతా అరువెలల్లో అవి పూర్తి కాగలవని అన్నారు.

అనేకమంది ప్రశ్నలకు సమాధానమిస్తూ ఇక ముందు టెలిఫోన్ కనెక్షన్ పొందటానికి ఒకసారి 10 నయాపైసల వాడు, మరోసారి 5 నయాపైసల వాడు వెయ్యవలసి ఉంటుందని ఆయన అన్నారు.

స్వతంత్ర అల్జీరియా ప్రభుత్వం స్థాపన

నేడే ప్రకటన సంభవం

కైరో, సెప్టెంబర్ 18

శ్రీ ఫర్హాత్ అబ్బాస్ ప్రధాన మంత్రిగా స్వతంత్ర అల్జీరియా ప్రభుత్వం ఏర్పడినట్టు రేపే ప్రకటన వెలువడవచ్చునని "అల్ మహాబ్" పత్రిక నేడు ఒక వార్తను ప్రచురించినది.

శ్రీ ఫెర్హాత్ అల్జీరియా జాతీయ విముక్తి మండలి అధ్యక్షుడు.

విశ్వంబినామ సంవత్సరం

శుక్రవారం, సెప్టెంబరు 19, 1958
భాద్రపద శుద్ధ సప్తమి
సప్తమి తె॥ 2-18
అనూరాధ ఉ॥ 9-16
వర్జ్యం మ॥ 2-52 మొ॥ 4.04 వరకు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం 4808
మేనేజ్‌మెంట్ 4950

శుక్రవారం, సెప్టెంబర్ 19, 1958

ద్వితీయ ప్రణాళిక నిర్వహణ-2

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక భౌతిక లక్ష్యాలను ఎంత వరకు సాధించగలమనేది ప్రధానంగా మనం సమకూర్చుకోగల పెట్టుబడి ధనం ప్రమాణంపై ఆధారపడి ఉంటుంది. అయితే, పెట్టుబడి ధనాన్ని సమకూర్చుకొనటంలోగలసాధ్యాసాధ్యాలనేగాక, భావి తరాలవారి శ్రేయస్సుకు మనం ధర్మకర్తలం అనే దృష్టితో, అటువంటి పవిత్ర బాధ్యతతో దేశాభివృద్ధికి సంబంధించిన ప్రాథమిక అవసరాలను బట్టి కూడా ప్రణాళిక వ్యయ పరిమితిని గురించి పునః పరిశీలనజరిపి, దానిని నిర్ణయించుకోవలసి ఉంటుంది.

ప్రణాళికకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితి ఇది: సూయజ్ యుద్ధం వల్లనేమి, తదితర అనివార్య పరిస్థితుల వల్లనేమి ధరలు పెరిగిన కారణంగా, అదిలో వేసిన అంచనాలు తారుమారై నవి. 4,800కోట్ల పెట్టుబడి వ్యయంతో సాధించగలమనుకొన్న భౌతిక లక్ష్యాలను సాధించటానికి 5,400 కోట్ల పెట్టుబడి కావలసి ఉంటుందని అంచనా వేసారు. అయితే, ఇంత పెద్దమొత్తాన్ని సేకరించటం అసాధ్యం కనుక, ప్రణాళికలో మార్పులు, చేర్పులు చేసి, అతిముఖ్యమైన ప్రాజెక్టులను, పథకాలను మాత్రమేనిర్వహించాలని నిర్ణయించారు. ఈనిర్ణయానుసారం భౌతిక లక్ష్యాలను తగ్గించటం జరిగింది. ప్రణాళిక పెట్టుబడి వ్యయాన్ని కూడా 4,500 కోట్లకు తగ్గించారు.

ఈ కోత గత మే నెలలో జరిగిన జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో జరిగింది. అయితే, దరిమిలాన ప్లానింగ్ కమిషన్ వారు కొన్ని పథకాలను "తప్పనిసరిగా" చేపట్టి తీరాలని, వాటికిగాను అదనంగా 150 కోట్ల రూపాయలు కావలసి ఉంటుందని నిర్ణయించారు— అంటే ఇప్పుడు మొత్తం 4,650 కోట్ల రూపాయలను సమకూర్చుకోవలసి ఉన్నదన్న మాట.

ఈ మొత్తాన్ని సమకూర్చుకొనటంపైనే ప్రణాళిక నిర్వహణ ఆధారపడి ఉన్నది. అదృష్టవశాత్తు, ఇండియాకు సద్భావం గల దేశాలు ఇటీవల చేసిన వాగ్దానాలవల్ల ప్రణాళికలో పేర్కొనబడిన 400 కోట్ల రూపాయల ద్రవ్య సహాయమే గాక, ప్రణాళికలోని 400 కోట్ల లోటు కూడా భర్తీ కాగలదు. ఏ బాపతుగా సైతేనేమి, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో మనకు విదేశాలనుంచి మొత్తం 1850 కోట్ల ద్రవ్య సహాయం లభించగలదని ఇప్పుడు అనుకుంటున్నారు. దీనివల్ల ఒక ప్రతిబంధకం తొలిగిపోయిందని చెప్పవచ్చును. అయితే, మన దేశంలో మనకు మనం సమకూర్చుకోవలసిన పెట్టుబడికి సంబంధించిన పరిస్థితిమాత్రం అంత ఉత్సాహకరంగా లేదనే చెప్పవలసి ఉంటుంది. ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలో ప్రభుత్వం సమకూర్చగలిగిన పెట్టుబడి 1,101 కోట్ల రూపాయలు మాత్రమే ప్రణాళిక నిర్వహణకు కనీసం 4,500 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలనుకొంటే, వచ్చే రెండు సంవత్సరాలలో 1,401 కోట్ల రూపాయల పెట్టుబడి సమకూర్చు కోవలసి ఉంటుంది. దీనినిబట్టి చూస్తే, ప్రణాళికను జయప్రదంగా నిర్వహించటం, నిర్వహించకపోవటం అన్నది ప్రధానంగా జాతీయ ప్రభుత్వాలు, దేశ ప్రజలు ఇకముందు చేసే కృషిపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టమౌతున్నది. నిజానికి ఇది ఒక పెద్ద సవాలు. ఈ సవాలును ప్రభుత్వాలు, ప్రజలు ఎదుర్కొనక తప్పదు.

చైనా పోటీవల్ల భారత వస్త్ర వ్యాపారానికి దెబ్బ

శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రకటన

మాంట్రియల్, సెప్టెంబరు 17

కమ్యూనిస్టు చైనా పోటీవల్ల విదేశీయ మార్కెట్లలో ఇండియా బట్టల వ్యాపారానికి దెబ్బ తగిలిందని భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఈ రోజున ఇక్కడ చెప్పిరించారు.

శ్రీ దేశాయ్ నేటి రాత్రి పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ఏ పోటీ అయినా హానికలిగిస్తుందనీ, బట్టల విషయంలో ఈ పోటీ గత ఆరు నెలలలో భారతవస్త్రాల అమ్మకాన్ని తగ్గించిందని అన్నారు.

చైనా, ఇండియాలలోని జీవిత ప్రమాణాల విషయమై సంఖ్యలు తెలపగలరా అని ప్రశ్నించగా సంఖ్యలు తెలపడం కష్టమనీ, ఇతరులకు జీవనతెలవగోరే విషయాలను గూర్చి మాత్రమే చైనా సంఖ్యలు అందజేస్తుందన్ని శ్రీ దేశాయ్ అన్నారు కనుక ఈ రెండు దేశాల జీవిత ప్రమాణాలను పోల్చడం వాస్తవికతకు అనుగుణంగా ఉండదని ఆయన అన్నారు

కమ్యూనిస్టు దేశాలతో భారత దేశ వ్యాపారం ఇండియా మొత్తం వ్యాపారంలో 100 కి 15 వంతుల నుండి 20 వంతులవరకు ఉంటుందని శ్రీ దేశాయ్ తెలిపారు.

వాడిజ్య వ్యాపారాలలో పశ్చిమ రాజ్యాలపై దెబ్బతీయడానికి రష్యా చేస్తున్న ప్రయత్నం విషయమై మీ అభిప్రాయం ఏమిటి? అని ప్రశ్నించగా ఒకరిపోర్టరు అన్నట్టు రాష్ట్ర దెబ్బ తీయడమని అనగూడదనీ, వ్యాపారంచేసే హక్కు అందరికీ ఉన్నదనీ శ్రీ దేశాయ్ అన్నారు. 'నేను చేయగోరేదాన్ని ఇతరులు చేయగూడదని అనడం సబబు కాదు' అని ఆయన అన్నారు

ఇతర దేశాలతో పోల్చిచూసే భారత దేశంలో తలకు ఆదాయమె తక్కిపోర్టర్లు తెలుసుకొనగోరి 'ఒక పాదరక్షల జతనుకొనుక్కోడానికి భారత దేశంలో ఒక వ్యక్తి ఎంతకాలం పనిచేయవలసి ఉంటుంది?' అని ప్రశ్నించారు.

ఇండియాలో ఒక జత పాదరక్షలు ఒక డాలర్ 50 సెంట్లకు సమమైన డబ్బుకు లభ్యమౌతవనీ, ఒక వ్యక్తి నెలకు పదిహేనే 50 సెంట్లకు సమమైన వేతనం లభిస్తుందనీ శ్రీ దేశాయ్ సమాధానంచెప్పారు.

శ్రీ దేశాయ్ మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ భారతదేశంలో ఆదాయం పెరిగినంతగా జీవిత వ్యయం పెరగలేదని అన్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

పాస్ పోర్టులను నిషేధిస్తున్నారనే నేరంపై 14 మంది అరెస్టు చేయబడినారని శ్రీ సాదత్ అలీ ఖాన్ నేడు లోక్ సభలో చెప్పిరించారు.

కాకినాడ వైద్య కళాశాలకు ప్రారంభోత్సవం

కాకినాడ, సెప్టెంబరు 18

ఆంధ్రప్రదేశ్‌లో ఆరవదైన కాకినాడ వైద్య కళాశాలకు నిన్న స్థానిక అనాథశరణాలయ భవనంలో ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. ఎస్. కృష్ణ ప్రారంభోత్సవం చేశారు.

ఈ కళాశాల కాకినాడ వైద్య విద్యాసంస్థ ఆధ్వర్యంలో నడపబడుతుంది. ఆంధ్రా యూనివర్సిటీ ఈ కళాశాలకు రెండేళ్ళకోసం పరిగణన నిచ్చినది. ప్రతిసంవత్సరం 100 మంది విద్యార్థులకు కళాశాలలో ప్రవేశమివ్వబడుతుంది.

ఈ కళాశాల విద్యార్థులకు, క్లినికల్ తదితర సౌకర్యాలు సమకూర్చుటానికి గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంతకు ముందే స్థానిక కళాశాలను అప్‌గ్రేడ్ చేసినది.

ఉర్దూకు తెలుగుతో సమాన స్థానం

ప్రొఫెసర్ షేర్వానీ హర్షం

హైదరాబాద్, సెప్టెంబర్ 15

ఉర్దూకు తెలుగుతో సమాన స్థానం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనకు ఎగువ సభ సభ్యుడు ప్రొఫెసర్ ఎమ్. కె. షేర్వానీ నేడు హర్షం వెలిబుచ్చారు. పదేళ్ళ పైగా ఈ రెండు భాషల మధ్య ఉన్న అంతరం ఇకమీద తొలగి పోతుందని ఆయన అన్నారు.

"మేము దివాలా తియలేదు"

శ్రీ మొరార్జీదేశాయ్ ఉద్ఘాటన

మాంట్రియల్, సెప్టెంబరు 17

"మేము దివాలా కాలేదు. ఎన్నటికీ దివాలా కాము" అని కామన్ వెల్త్ వాడిజ్య, ఆర్థిక మహాసభకు భారత రాయబార వర్గ నాయకుడుగా వచ్చిన భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఈ రోజున ఇక్కడ ఉద్ఘాటించారు.

శ్రీ దేశాయ్ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ తన బాధ్యతలను నిర్వర్తించడానికి భారతదేశమెన్నడూ నిరాకరించి ఉండలేదనీ, ఇకమీదట నిరాకరించబోరనీ అన్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని ఆర్థికాభివృద్ధి పథకాన్ని అమలుపరచడానికి ఇండియా విదేశీ మారక ద్రవ్య అవసరాలను వివరించారు.

విస్తృత హిమాచల ప్రదేశ్ స్థాపన

కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి విజ్ఞప్తి చేయడానికి నిర్ణయం

చండీగఢ్, సెప్టెంబరు 17

పంజాబు, హిమాచల్ ప్రదేశ్‌లోని కొండ ప్రాంతాలను కలిపి, విస్తృత హిమాచల ప్రదేశ్ అనే ప్రత్యేక రాష్ట్రాన్ని యేర్పరచాలని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి, కేంద్ర ప్రభుత్వానికి ప్రార్థించాలని గత రాత్రి ఇక్కడ జరిగిన సభ నిర్ణయించింది. ఈ సభకు పంజాబు, హిమాచల్ ప్రదేశాలలోని కొండ ప్రాంతాల ప్రముఖులు కొంత మంది హాజరైనారు. ఈ విషయమై కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికీ, కేంద్ర ప్రభుత్వానికీ ఒక విజ్ఞాపన పత్రం సమర్పించాలని సభవారు నిర్ణయించారు.

పాక్ మంత్రివర్గం విస్తరణ

కరాచీ, సెప్టెంబరు 16

పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి సమాదుర్ హాక్ చౌదరి, నూన్ మంత్రివర్గంలో సభ్యుడుగా ఈ రోజున స్వీకారం చేశారు. ఈయన తూర్పుపాకిస్తాన్‌లోని కృషక్ శ్రామిక్ పార్టీ నాయకుడు

శ్రీ చౌదరికి ఏ శాఖ ఇస్తున్నారో ప్రకటించలేదు కాని ఆయనకు తిరిగి విదేశాంగ శాఖనే ఇవ్వ వచ్చునని భావించబడుతున్నది.

అవామీ లీగ్ నాయకుడు శ్రీ సహీరుద్దీనుకు కూడా మంత్రి పదవి ఇవ్వబడుతుందని ప్రకటించటం జరిగినది. అవామీ లీగ్ పార్టీనుంచి ఇద్దరు మంత్రులు, ఒక స్టేట్ మంత్రి సెప్టెంబరు 20 వ తేదీనాడో లేక ఆ తర్వాతనో ప్రమాణ స్వీకారం చేయ వచ్చునని ప్రముఖ రాజకీయ వర్గాల ద్వారా తెలిసినది.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

అహోరధాన్యాల ధరల పెరుగుదలకు నిరసనగా జనసంఘ కార్యకర్తలు నేడు లోక్‌సభ ముందు ప్రదర్శనలు చేశారు

వరంగల్ బోధనాభ్యసన కళాశాలలో బి. ఇ డి. అధ్యాపకులు

ఎమ్. ఇ డిల సమ్మేళనం ఆక్షేపణ

సికిందరాబాద్, సెప్టెంబర్ 15

ఉస్మానియా విశ్వవిద్యాలయ నిబంధనలకు వ్యతిరేకంగా వరంగల్ ప్రభుత్వ బోధనాభ్యసన కళాశాల ప్రిన్సిపాలును, లెక్చరర్లను నియమించినందుకు తీవ్రమైన అసమ్మతి తెల్పే తీర్మానాన్ని నిన్న ఇక్కడ సమావేశమైన ఎమ్, ఇ. డి ల సమ్మేళనం ఆమోదించింది: బి, ఇ. డి. పట్టానికి శిక్షణ గరపే కళాశాలలో అధ్యాపకుల కనీస యోగ్యత ఎమ్. ఇ. డి (మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్)గా ఉండాలని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఛార్టరు నిర్దేశిస్తున్నప్పటికీ వరంగల్ కళాశాలలో ఎంచుకొనబడిన అధ్యాపకులు బి ఇ డి; డిగ్రీ మాత్రమే కలవారుగా ఉన్నారని తీర్మానం తెలుపుతున్నది. వరంగల్ కళాశాల విద్యాశాఖచే నడపబడుతూ ఉండడం వల్ల వారు తమ నిబంధనలను తామే నిర్వచించు కొంటున్నారనీ, ఆంధ్ర ప్రాంత ఆచారాన్ని అవలంబిస్తున్నారనీ తీర్మానం అంటున్నది.

ఎమ్, ఇ. డి. పట్టం పుచ్చుకొన్న అధ్యాపకుల సమ్మేళనం నిన్న ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వోపాధ్యాయుల యూనియన్ అధ్యక్షులైన శ్రీ వి. పి. రాఘవాచారిగారి అధ్యక్షతన జరిగింది. సభవారు అనేక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

పూర్వ హైదరాబాదు రాష్ట్రంలో యోగ్యత, అనుభవమూ కలవారినే ఎమ్. ఇ. డి. కి ఎంచుకొని, ప్రభుత్వ ఖర్చుతో ఎమ్. ఇ. డి. శిక్షణ గరపుతూ ఉండే వారిని ఈ సందర్భాన తీర్మానం తెలుపుతూ, ఈ నియామకాలను రద్దు చేసి హైదరాబాదు పద్ధతి ననుసరించి ఉద్యోగాలకు ఎమ్, ఇ. డి.లనే నియమించాలని కోరుతున్నది.

బోధనాభ్యసన కళాశాలలలోనూ, పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణ కళాశాలలోనూ ఎమ్, ఇ. డి. పట్టం పుచ్చుకొన్న ఉపాధ్యాయులనే నియమించాలని మరొక తీర్మానం కోరుతున్నది. ఎమ్ ఇ. డి పట్టం పుచ్చుకొన్న అధ్యాపకులకు ప్రత్యేక గ్రేడ్లు నిర్ణయించాలనీ, బి ఇ డి. శిక్షణ పొందుతూ ఉన్నవారి అభ్యాసాన్ని అమలుపరచి చేయటానికి ఎమ్. ఇ. డి.లను నియమించాలనీ, పరిశోధనను, వృత్తిమార్గ దర్శకత్వాన్ని ఇమ్ ఇ. డి. లకు ఒప్పజెప్పాలనీ, ఎమ్ ఇ. డి. శిక్షణ కాలంలో తాము పంపిన వ్యాసంలో (డిసర్టేషన్) చేసిన పనిని తరువాత గూడా సాగించే అవకాశం వారికి ఇవ్వాలనీ, వారిని చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎగ్జామినర్లుగా నియమించాలనీ, పాఠ్య క్రమ కమిటీలలో ఎమ్ ఇ డి.లను నియమించాలనీ తీర్మానం కోరుతున్నది.

శిక్షణ ప్రాజెక్టులలో పరిశోధనలు చేయడానికి హైదరాబాద్, వరంగల్ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలను ఎంచుకోవాలని మరొక తీర్మానం కోరుతున్నది. భీక్‌నూర్ శిక్షణ కేంద్రాన్ని పూర్వ హైదరాబాదు ప్రభుత్వం ఆమోదించినట్లు తెలంగాణాకు పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణ కళాశాలగా ఎంచుకోవాలని తీర్మానం కోరుతున్నది

ఇప్పుడు శిక్షణ పొందుతున్న ఎమ్. ఇ. డి.లకు జీతం రేకుండా చేయాలని మరొక తీర్మానం కోరుతున్నది.

తమ కోర్కెలను విద్యాశాఖ వారికి విన్నవించడానికి సభవారు ఒక ఉప సంఘాన్ని యేర్పరిచారు. దీనిలో శ్రీ వి. వి. రామకృష్ణారావ్, శ్రీ బి దశరథరాయ్, శ్రీమతి విధోభాబాయ్ గారలు సభ్యులు.

జలియన్‌వాలా బాగ్‌లో జాతీయ స్మారక చిహ్న నిర్మాణం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16

జలియన్ వాలా బాగ్‌లో మూడు లక్షల రూపాయల వ్యయంతో ఒక జాతీయ స్మారక చిహ్నం నెలకొల్పబడనున్నట్టు లోక్ సభలో సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ నేడు స్పష్టపూర్వకంగా తెలియజేశారు.

కొన్ని అమెరికన్ దిగుమతులపై కంట్రోలు రద్దు

బ్రిటిష్ బోర్డ్ ఆఫ్ ట్రేడ్ అధ్యక్షుని ప్రకటన

మాంట్రియల్, సెప్టెంబర్ 17

కొన్ని అమెరికన్, కెనేడియన్ డాలర్ దిగుమతులపై కంట్రోలు తొలగిస్తున్నట్టుగా, వచ్చే సంవత్సరం విద్యోగదారుల నరుకులపైన, ఆహార పదార్థాలపైన కంట్రోలు తొలగించనున్నట్టుగా బ్రిటన్ ఈ రోజున ప్రకటించింది.

బ్రిటిష్ బోర్డ్ ఆఫ్ ట్రేడ్ అధ్యక్షుడు సర్ డేవిడ్ ఎక్లిస్ టామన్ వెల్త్ వాడిజ్య, ఆర్థిక సమావేశంలో అందరికీ ఆశ్చర్యం కలిగించే ప్రకటన చేస్తూ ప్రపంచ వాడిజ్యం ఇప్పటికంటే ఎక్కువ స్వేచ్ఛగా, నిర్బంధరోధంగా జరగాలని బ్రిటన్ కోరుతున్న కోర్కెననుసరించి ఇంకా కొంత ముందుకు వెళ్ళడానికి మార్గం చక్కబడిందని యిప్పుడు బ్రిటన్ ప్రభుత్వం భావిస్తున్నదని అన్నారు.

బ్రిటన్ ఈవిధంగా కంట్రోలు తొలగించడం వల్ల ప్రధానమైన ఆహార పదార్థాలూ, పనిముట్లు మొదలైన సరుకులన్నీ నిర్బంధరోధంగా బ్రిటన్‌లో ప్రవేశించ వీలవుతుంది.

కెనేడియన్ సరుకులన్నిటిపైనా దిగుమతి కంట్రోలు రద్దు చేయాలని కెనడా ఆర్థిక శాఖ మంత్రి నిన్నటే బ్రిటన్‌ను కోరారు. సర్ డేవిడ్ ఎక్లిస్ చేసిన ప్రకటనను వినగానే ఆయన తన సంతోషాన్ని ప్రకటించాడు. ఆయన చేసిన ప్రకటన ఉత్తమ రాజనీతిని ప్రకటిస్తున్నదని ఆయన అన్నారు.

పారిశ్రామిక, వ్యవసాయక సామగ్రి, కార్యాలయాలకు కావలసిన యంత్రాలు మొదలైన డాలరు దిగుమతులపై కంట్రోలు పూర్తిగా తొలగించడానికి బ్రిటన్ ఉద్దేశిస్తున్నదనీ, బహు కొద్ది యంత్రాలపై మాత్రమే కంట్రోలు ఉంటుందనీ సర్ డేవిడ్ అన్నారు.

జనరల్ తిమ్మయ్య ఆరోగ్యపరిస్థితి

ఇంకా వ్యాధి నిర్ణయమే కాలేదట

వాషింగ్‌టన్, సెప్టెంబర్ 17

భారత సర్వసేనాధిపతి జనరల్ తిమ్మయ్య ఆరోగ్యంపై డాక్టర్‌లు ఇంకా పరిశీలనలు జరుపుతున్నారని రీడ్ ఆస్పత్రి ప్రతినిధి ఒకరు తెలియజేశారు. వ్యాధినిమిటో ఇంకా నిర్ణయం కాలేదట. బహుశా రేపు ఈవిషయంలో ఒక ప్రకటన చేయబడవచ్చునని ఆ ప్రతినిధి అన్నాడు.

క్వీ మోయ్ రక్షణలో అమెరికాకు బ్రిటన్ తోడ్పాటు

మాక్మిలన్ వైఖరిని పరిశీలించటానికి లేబర్ పార్టీ సమావేశం

లండన్, సెప్టెంబర్ 16

క్విమోయ్‌ని రక్షించటానికి అమెరికా ఒక వేళ యుద్ధానికి పూనుకుంటే బ్రిటన్ వారికి తోడ్పడదని అమెరికాకు హెచ్చరిక చేయాలన్న తమ సూచనను ప్రధాని హెరాల్డు మాక్మిలన్ తోసివేసినందున ఇక ముందే మి చర్యలు తీసుకోవాలన్న విషయంపై పరిశీలనలు జరపటానికి బ్రిటిష్ లేబర్ పార్టీ గురువారంనాడు ఇక్కడ సమావేశం జరుపుతుంది.

ఉత్తర బియ్యం మండలం ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

పంజాబ్ రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతాలైన హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీలతో కలసి కేంద్ర ప్రభుత్వం ఉత్తర బియ్యం మండలం ఏర్పాటు చేసినది. ఈ మండలం నుంచి బియ్యం ఎగుమతిపై నిషేధాన్ని విధిస్తూ ఒక ఆర్డినెన్స్ కూడా జారీ చేసినది.

గోవా, బొంబాయిల మధ్య తిరిగి స్టీమర్ సర్వీసు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

గోవా, బొంబాయిల మధ్య తిరిగి స్టీమర్ సర్వీసు ప్రారంభించే విషయమై భారత ప్రభుత్వం యోచిస్తున్నదని ప్రధానినెహ్రూ నేడు లోక్ సభలో శ్రీ ఎ. ఆర్. మునిస్వామి, మరి ఇద్దరు అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధాన మిచ్చారు.

సిక్కిం, టిబెట్ సరిహద్దు వద్ద ప్రధాని నెహ్రూ మకాం

షెరాతాంగ్, సెప్టెంబర్ 17

భూటాన్ వెడుతున్న ప్రధాని నెహ్రూ బృందం వారు ఈ రోజు రాత్రికి ఇక్కడ దట్టమైన అడవితో కూడుకొన్న ఒక కొండపైన మకాం చేస్తున్నారు. ఈ కొండ టిబెట్-సిక్కిం సరిహద్దువద్ద 14,500 అడుగుల ఎత్తుపై నున్న పథాలా కనుమకు దిగువ నున్నది.

గాంగ్‌టాక్ నుంచి ప్రధాని బృందం ఈ రోజు ఉదయం ఇక్కడికి వచ్చిన వెంటనే ఈ ప్రాంతం అంతా లక్కపొగతో కప్పుకొని పోయినది. క్యాంపు నుంచి చూస్తే క్రింద ఎంతో మనోహరంగా అగుపిస్తూ ఉన్నలోయలో చల్లని మంచు వర్షం ప్రారంభమై లోయ అందం మరింత హెచ్చినది.

ప్రధానిబృందం తిరిగి రేపు ఉదయం కంచరగాడిదలపై తమ ప్రయాణం ప్రారంభించిన పథాలా కనుమ దాటి టిబెట్‌లో ప్రవేశిస్తారు. సిక్కిమ్ భూటాన్‌ల మధ్య కొంత టిబెట్ భూభాగంకూడా ఉన్నది.

గాంగ్‌టాక్ నుంచి షెరాతాంగ్ వరకు పూర్వం కంచర గాడిదలపైనే ప్రయాణం సాగేది. కాని ఈ మార్గాన్ని బాగుపరచి జీపు పోవటానికి వీలుగాచేయటం ఇటీవలే పూర్తయింది. ఈ త్రోవకు ప్రధాని నెహ్రూ లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరిపారు. ఈ 85 మైళ్ళ రోడ్డును జీపు ప్రయాణానికి వీలుగా బాగుపరచటానికి మూడేళ్ళు పట్టింది. ఈ 85మైళ్ళ దూరంలోనే రోడ్డు గాంగ్‌టాక్ వద్ద 5,600 అడుగుల నుంచి ఇక్కడ 14,000 అడుగుల ఎత్తెక్కుతుంది. రోడ్డు అనేక మెలికలు ఉంటూ పైకి ఎక్కిళ్లూనే ఉంటుంది.

సిక్కిమ్ మహారాజా షెరాతాంగ్ వరకు ప్రధానిని సాగనంపి గాంగ్‌టాక్ తిరిగి వెళ్ళిపోయారు.

తెలంగాణా జిల్లాల్లో ఆయుర్వేద ధర్మ వైద్యశాలలు

ఖమ్మంమెట్, సెప్టెంబర్ 15

తెలంగాణాఆయుర్వేదవైద్యమండలి ప్రధాన కార్యదర్శి శ్రీ వి.టి. వెంకటాచారిగారు-ఇలా వ్రాస్తున్నారు:

"ఈ సంవత్సరము తెలంగాణాజిల్లాలలో గిరదావరు అల్కాలియందు ఆయుర్వేద ధర్మ వైద్యశాలలను ప్రారంభించటానికి ప్రభుత్వం అంగీకరించినది. ఆయా జిల్లాబోర్డుల గ్రాంట్లు ద్వారా వాటిని నడపించుటకు నిర్ణయం జరిగినది. తెలంగాణా జిల్లాలలో పని చేస్తున్న జిల్లా ఆయుర్వేద మండలులు యీ వైద్యశాలలను తొందరలో ప్రారంభించుటకు కృషిచేయాలి. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఆయా జిల్లా బోర్డు అధికులందుగాని, లేక జిల్లా కలెక్టర్లనుగాని అడిగి తెలుసుకోవచ్చును. దీనిని తెలంగాణా ఆయుర్వేద వైద్యమండలి కార్యక్రమంగా గమనించి తమ జిల్లాలలో నడపగ ఆయుర్వేద ధర్మ వైద్యశాలలను తొందరలో ప్రారంభించుటకు ప్రభుత్వ అధికారులతోను, స్థానిక రాజకీయ నాయకులతోను, కలసి కృషిచేయవలసి నదిగా కోరుచున్నాను"

భారత రైల్వేలకు ప్రపంచ బ్యాంకు ఋణం

ఒడంబడికపై సంతకాలు

వాషింగ్టన్, సెప్టెంబర్ 16

భారత రైల్వేల సహాయార్థం ప్రపంచ బ్యాంకు 8 కోట్ల 50 లక్షల ఋణాన్ని ఇస్తున్నది ఇందుకు సంబంధించిన ఒడంబడికపై నేడు సంతకాలు జరిగినవి

ఈ ధనం 1958 మార్చి 31వ తేదీతో అంతమయ్యే ఆరుమాసాల గడువులో అందజేయబడుతుంది.

...

సిలోన్ డిప్యూటీ స్పీకర్ రాజీనామా

కొలంబో, సెప్టెంబర్ 16

సిలోన్ ప్రజాప్రతినిధిసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ టెన్నెకూన్ రాజీనామా ఇచ్చారని సభలో శ్రీ జె ఎస్. ఇస్మాయిల్ నేడు ప్రకటించారు.

1857 అమరవీరులకు బొంబాయిలో స్మారకచిహ్నం

బొంబాయి, సెప్టెంబర్ 15

1857 భారత విప్లవంలో అమరులైన వీరులకు త్వరలోనే ఇక్కడొక స్మారకచిహ్నం నెలకొల్పబడగలదని తెలుస్తున్నది.

అభిప్రాయ వేదిక

మానుకోటలో గ్రంథాలయాల మూసివేత

రాజకీయంగా, వైజ్ఞానికంగా విద్యా విషయికంగా వరంగల్ జిల్లాలో అగ్రస్థాన మందుకున్న దనుకొంటున్న మానుకోట తాలూకా కేంద్రంలో ఉంటూండిన, రెండు గ్రంథాలయాలు 1-7-58 నుండి మూసివేయబడినవి. రెండు గ్రంథాలయాలనగా (1) వైశ్య యువజన సంఘ గ్రంథాలయం (2) శ్రీ కృష్ణాంధ్ర గ్రంథాలయం. మానుకోటలోని రెండు బజార్లలో, పాత బజారులో ఒకటి, కొత్తబజారులో ఒకటి యుండి. ప్రజలకు ఎంతో అందుబాటులో యుండేవి కాని దురదృష్టవశాత్తు మూసివేయబడినవి

దాదాపు 47 సంవత్సరాలు కలిగిన ఈ తాలూకా కేంద్రంలో 1939 ప్రాంతంలో స్థాపించబడి, దినదినాభివృద్ధి కెదుటకు మారుగా, నేడు మూసివేయటం గర్హించదగిన విషయమే కాదు. ఆశ్చర్యకరమైన విషయమేమన, ప్రజాస్వామ్య యుగంలో, దేవాలయంతో సమానముగా ఆదరింపబడు సన్నిహిత కలతనుకుంటున్న యీ గ్రంథాలయాలి లా మూయబడి దాదాపు 2 మాసములు కాతచ్చినను, వాటి సమస్యలను విచారించి, పరిష్కరించి, తిరిగి వాటిని నడిపించనట్టి నిర్మాణ కార్యక్రమానికి ఆయా గ్రంథాలయాల పాలకులు గాని, సభ్యులుగాని, గ్రామంలో ఇతర సంఘ సేవకులుగాని, రాజకీయ నాయకులుగాని, అధికార, అనధికారులు గాని, పూనుకొనక పోవడం, ప్రజల దురదృష్టమనక యేమనవలి?

వ్యక్తిగత సమస్యలను, వైషమ్యాలను ఈ గ్రంథాలయ నిర్వహణకు, ముడి పెట్టక, కేవలము విద్యా వైజ్ఞానిక ప్రచార దృష్ట్యా, యీ గ్రంథాలయాలు తిరిగి నడిచేటటువంటి నిర్మాణ కార్యక్రమాన్ని, సహృదయులైన వారెల్లరు స్వీకరించాలని ప్రార్థిస్తున్నాను.

ఆర్థికంగా క్షీణించి, భరించరానట్టి ఆర్థిక బాధలకు తాళలేక తోకముడుచుకున్న వనుకుంటున్న యీ రెండు గ్రంథాలయాలను, ఆయా గ్రంథాలయ పాలక సంఘాలవారు, ఒకచోట సమావేశమై రెండింటిని కలిపి "ఒకే గ్రంథాలయంగా" రూపొందించిన కొంతవరకు ఆర్థికంగా సౌకర్యం కలుగ గలదు ఒక గ్రంథాలయము యొక్క భవనము వివాదములలో నలుగు చున్నది. అట్టి దానిని అమ్మి, జాతీయ విస్తరణ సహకార సమితి వారి నుండియు స్థానిక మున్సిపాల్టీ నుండియు తగిన సహకారముతో, నూతన భవనమును, నిర్మించుకొనుట శ్రేయస్కరముగా తోచుచున్నది.

పేరి ఎట్లయినను తిరిగి గ్రామస్థులకు స్వయంగా గ్రంథాలయ దర్శనము లభించు, సద్వర్తనను సహృదయులు గైకొంటారని ఆశిస్తున్నాను.

చౌడవరపు పురుషోత్తం

లెబనాన్‌లోనికి ఆయుధాల చెరవేత

మాజీ బెల్జియన్ కాన్సల్‌కు క్షమాభిక్ష

బీరుట్, సెప్టెంబర్ 15

సిరియానుండి లెబనాన్‌లోకి దొంగతనంగా ఆయుధాలు చేరవేశాడనే ఆరోపణపై గత జూలై మాసంలో శిక్ష విధించబడిన డెమాస్కస్‌లోని మాజీ బెల్జియన్ కాన్సల్ ఎమ్. డి సాన్‌ను క్షమించి విడిచి పెట్టడమైందని అధికార వర్గాలవారు ఈ రోజున ఇక్కడ తెలిపారు ఈ తక్షణి గత మే 11న అరెస్టు చేశారు

